క్లుప్తంగా

నానో యూరియా వినియోగించాలి



తమ్మరలో నానో యూరియా స్ప్రే చేయిస్తున్న వ్యవసాయ అధికారులు

కోదాడరూరల్ : పంటలకు యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులు నానో యూరియాను వినియోగించాలని ఏడీఏ ప్రశాంతి సూచించారు. గురువారం మండలంలోని తమ్మరలో నానో యూరియా వాడకంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. నానో యూరియా వాడకంతో పంట దిగుబడి పెరగడంతో పాటు వాతవరణం, నీటి కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. నానో యూరియా అన్ని పీఏసీఎస్ కార్యాలయాల్లో అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం పలువురి రైతుల పొలాల్లో నానో యూరియాను స్ప్రే చేయించారు. కార్యక్రమంలో ఏఓ పాలెం రజిని, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఏఈఓ నగేష్, రైతులు సామినేని నరేష్, కనగాల శ్రీధర్, వెంకటేశ్వర్లు, కొండయ్య, నాగేశ్వరరావు, పుల్లయ్య, ప్రసాద్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

మోతె : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య శంకర్‌నాయక్ కోరారు. ఈమేరకు గురువారం తహసీల్దార్ ఎం.వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోతె మండలంలోని విద్యార్థులు ఇంటర్ చదువు కోసం సుమారుగా 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యాపేట, కోదాడ పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీంతో పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో కళాశాల చదువుకు దూరమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పి.హుస్సేన్ కోరారు. గురువారం మండలంలోని లింగగిరి గ్రామంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరస్వామి, బుజ్జిబాబు, శ్రీను, పుల్లయ్య, లక్ష్మయ్య, వెంకన్న, సైదమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యుడు షేక్ జాఫర్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వీపీఎం హైస్కూల్‌లో జేవీవీ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, దాడి నర్సిరెడ్డి, తాతరాజు శ్రీనివాస్, సిస్టర్ అనిత, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు పీవీ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు మృతి



రేపాల ప్రసాదరావు (ఫైల్)

కోదాడ : పట్టణంలోని అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు, కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రేపాల ప్రసాదరావు (78) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఇటీవలే ఆయన భార్య మృతి చెందారు. ఆయనకు ఒక కుమారుడు ఉన్నారు. కోదాడ అయ్యప్ప దేవాలయ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆలయ నిర్వహణ కార్యక్రమంలో ఆయన చురుకుగా పాల్గొనేవారు. ఆయన మృతి పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, ఆయల కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు దంతాల నాగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, కాంగ్రెస్ నాయకుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఆలయ గురుస్వాములు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

పాలకవీడు : రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు పెరుమాళ్ల సతీష్ ఆరోపించారు. గురువారం పాలకవీడు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు రాష్ట్రం నుంచి 9 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలను పార్లమెంటుకు పంపారని, కానీ వారు రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. రైతులు రేయింబవళ్లు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. యూరియా అందజేసి రైతుల కష్టాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

యూరియా కోసం అరిగోస

- పీఏసీఎస్ వద్ద తెల్లవారుజామున 4గంటల నుంచే బారులు
- హుజూర్‌నగర్‌లో క్యూలైన్‌లోనే స్పృహతప్పి పడి పోయిన మహిళ

హుజూర్‌నగర్ : యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారు. పనులన్నీ వదులుకొని తెల్లవారుజామునుంచే పీఏసీఎస్‌ల బాటపడుతున్నారు. యూరియా కోసం వెళ్లి క్యూలైన్‌లో నిలబడిన ఓ మహిళ స్పృహతప్పిపడిపోయింది. హుజూర్‌నగర్ పీఏసీఎస్‌లో బుధవారం రాత్రి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు గురువారం తెల్లవారుజామున 4గంటల నుంచే బారులుదీరారు. దాదాపు 600 మందికి పైగా రైతులు లైన్‌లో నిలబడ్డారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం వరకు లైన్‌లో నిలబడడంతో ఎండ తీవ్రతకు మహిళా రైతు దాసరి సిల్వరాణి స్పృహతప్పి పడిపోయింది. ప్రక్కనున్న మహిళలు ఆమెకు సపర్యలు చేసి నీరు తాగించారు. దీంతో ఆమె కొంత కుదుటపడింది. కేంద్రం వద్ద కనీసం మంచినీళ్లు కూడా అందుబాటులో లేవని రైతులు మండిపడ్డారు. ఈ విషయమై పీఏసీఎస్ సీఈఓ నరేందర్‌రెడ్డిని వివరణ కోరగా పీఏసీఎస్‌కు మొత్తం 666 కట్టల యూరియా వచ్చిందన్నారు. రైతులు 500 మందికి పైగా రావడంతో ఒక్కొక్కరికి రెండు కట్టల చొప్పున పంపిణీ చేశామని చెప్పారు. శుక్రవారం మళ్లీ స్టాక్ వచ్చే అవకాశం ఉందన్నారు.

లింగగిరిలో.....

హుజూర్‌నగర్ మండలం లింగగిరి పీఏసీఎస్ వద్ద యూరియా కోసం రైతులు గురువారం ఉదయం నుంచే లైన్‌లో నిలబడ్డారు. ఒకదశలో రైతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నం పీఏసీఎస్ వద్దకు వచ్చిన చైర్మన్ కట్టా గోపాలరావును పలువురు రైతులు నిలదీశారు. ఇంతలో పోలీసులు వచ్చి రైతులకు నచ్చజెప్పి పంపించారు. పీఏసీఎస్ సీఈఓ జనార్దరావు మాట్లాడుతూ 222 కట్టల యూరియా వచ్చిందని దానిని ఒక్కో రైతులు రెండు కట్టల చొప్పున అందించామని తెలిపారు.



హుజూర్‌నగర్ : స్పృహతప్పి పడిపోయిన మహిళకు నీరు తాగిస్తున్న తోటి మహిళలు

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండలంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. మఠంపల్లి పీఏఈసీఎస్ గోదాం వద్దకు గురువారం తెల్లవారుజామున భారీగా చేరుకున్న రైతులు క్యూలైన్‌లో చెప్పులు ఉంచి పడిగాపులు కాశారు. స్థానిక ఎస్ఐ పి.బాబు.. పోలీసులతో గోదాం వద్దకు చేరుకొని ఎలాంటి తొక్కిసలాట జరుగకుండా చూశారు. కాగా, మండలానికి సరిపడా యూరియా దిగుమతి చేయాలని రైతులు కోరుతున్నారు.

ఒక్కో బస్తా చొప్పున పంపిణీ

కోదాడరూరల్ : మండలంలోని దోరకుంట పీఏసీఎస్ ఎరువుల గోదాం వద్ద గురువారం యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడ్డారు. అదేవిధంగా చిమిర్యాల పీఏసీఎస్ పరిధిలోని దోరకుంటలో 220 బస్తాల యూరియా వచ్చింది. కానీ క్యూలైన్‌లో దాదాపు 250 మంది రైతులు ఉండడంతో పోలీసుల పహారాలో ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున యూరియా పంపిణీ చేశారు. మిగిలిన వారికి మరో రెండు రోజుల తర్వాత అందజేస్తామని గోదాం సిబ్బంది తెలిపారు.



హుజూర్‌నగర్ : యూరియా కోసం బారులుదీరిన రైతులు



మఠంపల్లిలో పీఏసీఎస్ గోదాం వద్ద యూరియా కోసం ఎగబడుతున్న రైతులు

వెకువజామునే వచ్చి.. సాయంత్రం నిరాశతో వెనుదిరిగి

మునగాల : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయానికి యూరియా వస్తుందనే నమ్మకంతో గురువారం పలువురు రైతులు వేకువజామునే వచ్చి తమ చెప్పులను క్యూలో ఉంచి ఎదురుచూశారు. కానీ సాయంత్రం వరకు యూరియా రాకపోవడంతో రైతులు నిరాశతో తిరిగి వెళ్లిపోయారు.



కోదాడరూరల్ : దోరకుంటలో యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన రైతులు



మునగాలలోని సొసైటీ వద్ద యూరియా కోసం క్యూలైన్‌లో చెప్పులు ఉంచిన రైతులు

విద్యుత్ మోటార్ల దొంగల అరెస్టు

మఠంపల్లి : విద్యుత్ మోటార్ల దొంగలను గురువారం మఠంపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మఠంపల్లిలో ఎస్ఐ పి.బాబు వివరాలను వెల్లడించారు. మండలంలోని యాతవాకిళ్లలో ఆగస్టు 30న ఇంటిముందు ఉంచిన విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దీంతో బాధితుడు పులి రాంబాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మిర్యాలగూడలోని సంతోష్‌నగర్‌కు చెందిన మెరుగు జగదీష్‌ముదిరాజ్, ఈదులగూడెంకు చెందిన గొర్రెల సాయి శ్రీరాం అనే వ్యక్తులు గురువారం పాలకీడు మండలం బొత్తలపాలెంలో కారులో తిరుగుతూ విద్యుత్ మోటార్ల సామన్లు విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో వెళ్లి పట్టుకొగా సదరు నిందితులు యాతవాకిళ్ల, కల్మలచెరువులో విద్యుత్ మోటార్లు దొంగిలించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న విద్యుత్ మోటార్లు

దేవాలయం పునర్నిర్మాణానికి సహకరించాలి



మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

మునగాల : మండలంలోని తాడువాయిలో గల శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి కుల, మత, రాజకీయాలకతీతంగా సహకరించాలని బీజేపీ జిల్లా నాయకుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ కోరారు. గురువారం తాడువాయిలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్షం సమావేశంలో ఆయన మాట్లాడారు. శాతావాహన కాలంలో నిర్మించిన ఈ ఆలయం నేడు శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామ పెద్దలు, పార్టీల నాయకులు తిరిగి ఈనెల ఏడవ తేదీన సమావేశమై పూర్తి అంశాలను చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వారణాసి సత్యనారాయణశాస్త్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనసూర్యమ్మకు నివాళి

మోతె : సూర్యాపేట జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది, మండలంలోని ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన పొదిల్ల ప్రదీప్‌కుమార్ మాతృమూర్తి పొదిల్ల అనసూర్యమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం అనసూర్యమ్మ పార్థీవదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, శంకర్‌నాయక్, పిట్టల నగేష్, సిమ ప్రభాకర్‌రెడ్డి, మిక్కిలినేని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదు

మునగాల : గణేష్ విగ్రహాల శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని స్థానిక ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు అతిక్రమించి డీజేలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనానికి చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకెళ్లవద్దని సూచించారు. మండల కేంద్రం శివారులోని సాగర్ ఎడమ కాలువలో గణేష్ నిమజ్జనాలకు అనుమతి లేదని తెలిపారు. ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా శోభాయాత్ర, నిమజ్జనాలు నిర్వహించుకోవాలని ఎస్ఐ కోరారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

చిలుకూరు : బేతవోలు వీర్లదేవి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను తహసీల్దార్ ధృవకుమార్, ఎస్ఐ సురేష్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతులు లేవని తెలిపారు.

అన్నదానం



మునగాలలోని ముదిరాజ్ వీధిలో అన్నదానం నిర్వహిస్తున్న వేలాద్రి

మునగాల : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రానికి చెందిన ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపకుడు తొగాటి వేలాద్రి –హైమావతి దంపతులు పలు ప్రాంతాల్లో సుమారు రూ.ఆరు లక్షలు వ్యయంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ.1.06 లక్షలతో 2500 మందికి, ముదిరాజ్ కాలనీలో రూ.1.06 లక్షలతో రెండు వేల మందికి, కలకోవలోని ఎస్సీ కాలనీలో రూ.1.06 లక్షలతో రెండు వేల మందికి అన్నదానం చేశారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలకు మరో రూ.మూడు లక్షలు విరాళంగా అందజేశారు. గురువారం ముదిరాజ్ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పలువురు మహిళలు వేలాద్రిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేలాద్రి మాట్లాడుతూ.. అన్నదానం.. పుణ్యకార్యమని భావించి తనకు చేతనైన రీతిలో సాయం చేస్తున్నానన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడలు

మునగాల : మండలంలోని కలకోవలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన మండల స్థాయి క్రీడలు గురువారం ముగిసినట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. విజేతలను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం విశేషపూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ ముఖ మండపంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, నిత్య హోమం, గర్భాలయంలో శ్రీ మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధూ వరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం చేపట్టారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, మధుపర్క పూజ, మాంగల్య ధారణ, తలంబ్రాలతో నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డువెంట రసాయన వ్యర్థాల పారబోత

- పోలీస్‌స్టేషన్‌లో రైతుల ఫిర్యాదు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో జాతీయ రహదారి వెంట గుర్తు తెలియని వ్యక్తులు గత కొంతకాలంగా రాత్రివేళ ట్యాంకర్‌తో రసాయన వ్యర్థాలు పారబోస్తున్నారు. ఆ రసాయన వ్యర్థాలు పక్కనే ఉన్న పంటపొలాలకు చేరుతోందని, దీంతో పంటనష్టం కలిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రసాయన వ్యర్థాలు ఎర్రగా ఉండి దుర్వాసన వెదజల్లుతోందని చెబుతున్నారు. ఈ విషయమై గ్రామ రైతు నర్రా వెంకటనర్సిరెడ్డి మునగాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, రసాయన వ్యర్థాలు వదిలే వారిని గుర్తించి శిక్షించాలని, మున్ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

బహుమతులు అందజేత



విజేతకు బహుమతి అందజేస్తున్న తహసీల్దార్ మంగారాథోడ్

మఠంపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో నెలకొల్పిన వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం తహసీల్దార్ మంగా రాథోడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీపీ మల్లికంటి అంజమ్మ, ఎంఆర్ఐ జానీబాషా, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

టీచరమ్మ వచ్చి.. పూర్వ వైభవం తెచ్చి

- విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయురాలు కృషి
- పిల్లలను తీర్చిదిద్దుతూ అందరి మన్ననలు పొందుతున్న లక్ష్మీకుమారి



విద్యార్థులకు పాఠం బోధిస్తున్న టీచర్ కోన శ్రావణ లక్ష్మీకుమారి

గరిడేపల్లి : విద్యార్థులు లేక అనేక ఏళ్లుగా మూతబడిన బడిలో విద్యార్థులను చేర్పించి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చారు ఉపాధ్యాయురాలు కోన శ్రావణ లక్ష్మీకుమారి. మండలంలోని కాచవారిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చాలా ఏళ్లుగా మూతబడి ఉంది. 2006లో ఉపాధ్యాయురాలిగా ఎంపికై వివిధ మండలాల్లో పనిచేసిన కోన శ్రావణలక్ష్మీకుమారి 2024లో బదిలీపై ఇక్కడకు వచ్చారు. అప్పటికీ అక్కడ విద్యార్థులు లేక వెలవెలబోయిన పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వినూత్న బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే విద్యార్థుల ఇళ్ల దగ్గరికి వెళ్లి విద్యార్థులంతా బడికొచ్చేలా చూస్తున్నారు. పిల్లల్లో క్రమశిక్షణను పెంపొందిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో శ్రావణలక్ష్మి కుమారితో పాటు కోటగిరి శివయ్య పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఈ సంవత్సరం కొత్తగా 15 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. గ్రామంలోని దాతల సహకారంతో ఆకర్షణీయ తరగతి గది, కుర్చీల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు బ్యాగులు, టై, బెల్ట్, ప్యాడ్లు అందజేపిస్తున్నారు. చక్కటి వాతావరణంలో పాఠశాలను నిర్వహిస్తూ గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు, అధికారుల మన్ననలు పొందుతున్నారు.

ఘనంగా గురుపూజోత్సవం



నేరేడుచర్ల : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఐడియల్ హైస్కూల్‌లో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు కర్నాటి శ్రీనివాసులు, కె.ప్రణతిని సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, కేఎల్ఎన్‌రావు, వెంకన్న, సునిత, నరేందర్, అంజయ్య, నరసింహాచారి, గణేష్, ప్రసాద్, వెన్నెల, సిబ్బంది అన్వేష్, సుశాంత్, వెంకన్న, జానఫ్‌ఖాన్, దుర్గయ్య తదితరులు ఉన్నారు.



మేళ్లచెరువు : ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు

భారీ ధర పలికిన గణపతి లడ్డూ



నేరేడుచర్ల : ఆర్‌కే కాంప్లెక్స్‌లో లడ్డూను వేలంలో దక్కించుకున్న కృష్ణ సుమంత్



కోదాడరూరల్ : లడ్డూను దక్కించుకున్న కౌశిక్‌రావుకు అందజేస్తున్న నిర్వాహకులు

నేరేడుచర్ల : పట్టణంలో పలు వినాయక మండపాల వద్ద గురువారం నిర్వహించిన గణపతి లడ్డూలు వేలంలో భారీ ధర పలికాయి. ఆర్‌కే కాంప్లెక్స్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద లడ్డూను సాయి స్టీల్ అయిత కృష్ణ సుమంత్ రూ.1,15,116కు దక్కించుకున్నారు. ఎస్ఆర్‌కే అపార్ట్‌మెంటులో లంబోదరుడి లడ్డూను భువనగిరి అంజయ్య రూ.57 వేలకు దక్కించుకున్నారు. రాఘవేంద్ర కాలనీలో గణేషుడి వద్ద తాపేశ్వరం లడ్డూను మూలగుండ్ల వెంకట్‌రెడ్డి రూ.40,116 , వెండి కలశాన్ని గజ్జల రామసిందూర్– మౌనిక రూ. 51,106కు దక్కించుకున్నారు.

రూ.45116 పలికిన లడ్డూ

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల మైహోం ఎస్టేట్‌లో గణేష్ మండపం వద్ద గురువారం నిర్వహించిన వేలంలో లడ్డూను ఆ సంస్థ డైరెక్టర్ కౌశిక్‌రావు రూ.45116కు దక్కించుకున్నారు. అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. టీపీసీసీ డెలిగేట్ సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, ఎంపీఐ జిలానీ, రాజశేఖర్, నరేంద్ర, చెరకు అశోక్, విష్ణు, ముత్యాలు, శ్రీనివాసరావు, ప్రవీణ్ ఉన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. ఈమేరకు గురువారం హుజూర్‌నగర్‌లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఇంటి తిరపయ్య, జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు హసన్‌మియా, కార్మికులు వెంకటేశ్వర్లు, గౌస్‌మియా, భూపాల్, రత్నం, లింగం, శ్రీనివాసు, సిద్ధం, రామయ్య, చంటి, నవీన్ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న శీలం శ్రీను, కార్మికులు

గణనాథుల శోభాయాత్రలు.. భక్తులకు అన్నదానాలు



కోదాడ : శ్రీసాయి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్రహ వద్ద..



మునగాల : రెడ్డినగర్‌లో పూజలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ, రెడ్డి యూత్ సభ్యులు



చిలుకూరు : సీత్లాతండలో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



పాలకవీడు : జాన్‌పహాడ్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ గోపాల్



నడిగూడెం : చెన్నకేశవపురంలో అన్నదానం ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రాజేష్



నేరేడుచర్లలో..



గరిడేపల్లి : గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు